క్లుప్తంగా

‘మిత్ర’ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్



శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

ఖమ్మంసహకారనగర్: ఖమ్మం ప్రభుత్వాస్పత్రికి వచ్చే వారికి తాగునీరు అందించేందుకు మిత్ర గ్రూప్ చైర్మన్ కురువెళ్ల ప్రవీణ్ ఆధ్వర్యాన ఆర్ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు పనులను సూపరింటెండెంట్ బి.వెంకటేశ్వర్లు, ఆర్ఎంఓ శ్రీనివాసరావు, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అఫ్జల్ హసన్, ఆర్‌వీఎస్.సాగర్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్, మిత్ర గ్రూప్ బాధ్యులు నందగిరి శ్రీను, నాగులమీరా, శాబాసు జ్యోతి, స్వప్న, శ్రీనివాస్, చెరుకూరి యుగేందర్, చారుగుండ్ల రవి, బొమ్మిడి సునీల్, నాగసాయి నగేష్, పాలవరపు శ్రీను పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు సన్మానం



మధుసూదన్‌ను సన్మానిస్తున్న అధికారులు, వివిధ సంఘాల నాయకులు

ఖమ్మం సహకారనగర్: జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పనిచేసి హైదరాబాద్‌కు బదిలీపై వెళ్తున్న మధుసూదన్‌ను పౌరసరఫరాల శాఖ, సంస్థ, రైస్‌మిల్లర్లు, పెట్రోల్‌బంక్ డీలర్లు, కాంట్రాక్టర్ల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. అధికారులు సోములు, నర్సింహరావు, సురేందర్, విజయబాబు, ఆయా సంఘాల బాధ్యులు బొమ్మ రాజేశ్వరరావు, నాగబత్తిన రవి, భద్రం తదితరులు పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డిని కలిసిన గెంటెల

ఖమ్మం మామిళ్లగూడెం: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని మన్‌కీబాత్ రాష్ట్ర కో ఆర్డినేటర్ గెంటెల విద్యాసాగర్ హైదరాబాద్‌లో సోమవారం కలిశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

‘డబుల్’ ఇళ్లు పూర్తి చేయాలి

నేలకొండపల్లి: మండలంలోని గువ్వలగూడెంలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయించాలని సోమవారం స్థానిక ప్రజాప్రతినిధులు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి డబుల్ బెడ్ రూం ఇళ్ల పరిస్థితిని వివరించారు. స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులను శరవేగంగా పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న ఇళ్లను పూర్తి చేసి అర్హత కలిగిన పేదలకు పంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంగూరి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ వంగూరి ఉష, ఉప సర్పంచ్ కందుల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు పాలడుగు రామయ్య, షేక్ ఖాసిం పాల్గొన్నారు.

ప్రజారోగ్యాన్ని పట్టించుకోని పాలకులు

నేలకొండపల్లి: ప్రజారోగ్యాన్ని పాలకులు పట్టించుకోవటం లేదని సీపీఎం జిల్లా నాయకులు ఏటుకూరి రామారావు ఆరోపించారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఆస్పత్రి వద్ద ధర్నా నిర్వహించారు. వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్‌కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైద్యులు లేక వైద్య సేవలు అందటం లేదని పలుమార్లు ఆందోళనలు చేసినా పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రచ్చా నరసింహారావు, పార్టీ మండల కార్యదర్శి కె.వీ.రెడ్డి, నాగేశ్వరరావు, మండడపు మురళీ, బెల్లం లక్ష్మి, దుగ్గి వెంకటేశ్వర్లు, సామాల మల్లిఖార్జున్‌రావు, కె.వీ.చారీ, శేషుబాబు, కూచుపూడి శ్రీదేవి, కె.శ్రీనివాసరావు, రావెళ్ల అజయ్, మంకెనపల్లి నరసింహారావు, సుధారాణి పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	బేబీ
వినోద	ఓపెన్ హైమర్
సాయిరాం	సామజవరగమన
ఆదిత్య	హత్య
శ్రీనివాస	హిడింబ

- ఖమ్మం గాంధీచౌక్

మురుగుతో సహవాసం..!

కంపు కొడుతున్న టేకులపల్లి అంతర్గత రోడ్లు

- నివాసాల చుట్టూ చేరిన మురుగు
- స్వైర విహారం చేస్తున్న దోమలు, పందులు
- చెత్త సేకరణ సక్రమంగా లేక స్థానికుల ఇబ్బంది
- పట్టించుకోని పాలకులు



రోడ్డు వెంట చెత్త బస్తాలు

ఖమ్మంఅర్బన్: నగరం నడిబొడ్డున ఉన్న 7వ డివిజన్ టేకులపల్లిలోని అంతర్గత రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. పాఠశాల ఎదురురోడ్డులోని కాలనీలో డ్రెయిన్లు, రహదార్లు కంపుకొడుతుండడంతో రాకపోకలు సాగించే సమయాన ముక్కు మూసుకొని వెళ్లాల్సి పరిస్థితి నెలకొంది. ఇటువంటి ప్రాంతాల్లో రోడ్లను ఆనుకొని నివాసం ఉంటున్న కాలనీవాసులు దుర్గంధం భరించలేకపోతున్నామని వాపోతున్నారు. ఒక వైపు ప్రభుత్వం, పాలకులు నగర అభివృద్ధి కోసం రూ.కోట్లు ఖర్చు చేస్తున్నామని పదే పదే చెబుతున్నా.. నగర చెంతన ఉన్న టేకులపల్లిని పట్టించుకునే నాథుడే కరువయ్యారు.

పందుల స్వైరవిహారం..

సరైన రహదారి లేక, ఉన్న రోడ్లు బురద, చెత్తతో పేరుకుపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. మురుగు నీరు ఎటూపోయే మార్గం లేకపోవడంతో ఎక్కడ మురుగు అక్కడే ఆగి ఉండడంతో పందులతో పాటు దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యాన సీజనల్ వ్యాధుల బారిన పడతామేమోనని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు.

చెత్త సేకరణ అంతంతే..

నివాసాల్లో చెత్త సేకరణకు తడి, పొడి చెత్త సేకరణకు బుట్టలు పంపిణీ చేశారు కానీ సేకరణ మాత్రం చేయడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఎప్పటికప్పుడు చెత్త సేకరణ జరిగితే ఇన్ని బాధలు ఉండవని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నగర నడిబొడ్డున ఉన్న తమ కాలనీలోనే పరిస్థితి ఇలా ఉంటే దూరంగా ఉన్న గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని స్థానికులు పేర్కొంటున్నారు. డ్రెయిన్లలో నీరు పారకపోవడంతో పాటు ఎక్కడికక్కడే చెత్త నిల్వలు పేరుకుపోవడంతోనే కాలనీ ఇలా తయారైందని, రోడ్లకు ఇరువైపులా కంప చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగి రోడ్లు భయానకంగా మారాయని చెపుతున్నారు. ఇప్పటికైనా పాలకులు తమ బాధలను గుర్తించి డ్రెయిన్లు, రోడ్లు నిర్మాణం చేపట్టాలని, చెత్త సేకరణను రోజు వారి తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.



రోడ్డు వెంట వేసిన పేరుకుపోయిన చెత్త

ఇబ్బందిగా ఉంది..



మా ఇంటి చుట్టూ రోడ్లు, డ్రెయిన్లు సరిగా లేక ఎక్కడ మురుగు అక్కడే నిలిచి కంపు కొడుతోంది. రోడ్డుపై రాకపోకలు సాగించాలంటే ముక్కు మూసుకోవాల్సిందే. నిత్యం నివాసాల్లో ఉండేందుకు చాలా ఇబ్బంది పడుతున్నాం. అధికారులు, పాలకులు గుర్తించి సమస్యను తొలగించాలి.

- యంద్రా శ్రీను

చెత్తసేకరణ సరిగా లేదు..



నగరంలో అన్ని డివిజన్లలోని నివాసాల్లో చెత్త సేకరణ రోజు విడిచి రోజు చేస్తున్నారు. తమ వీధిలో మాత్రం బుట్టలు ఇచ్చారు కానీ చెత్త సేకరణ మాత్రం జరగడం లేదు. దీంతో ఎక్కడికక్కడే చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. మా బాధలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలి.

- చప్పిడి నాగేశ్వరరావు

మా బాధలు వర్ణనాతీతం..



మా ఇంటి చుట్టూ డ్రెయిన్లు, రోడ్లు సక్రమంగా లేకపోవడంతో చెత్త పేరుకుపోయి దోమలు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. వానలు మొదలైన సమయాన ఇలాంటి పరిస్థితి నెలకొంటే.. ముస్ముందు ఏకధాటిగా మురుసు పెడితే మా బాధలు వర్ణాణాతీతంగా మారుతాయి.

- సీహెచ్. ఏసు

వెదజల్లే పద్ధతిలో అధిక దిగుబడి



రైతులకు సూచనలిస్తున్న ఏడీఏ విజయచంద్ర

నేలకొండపల్లి: వరి వెదజల్లే రైతులు స్వల్ప కాలిక రకాలు వేసుకోవాలని, ఖర్చులు తగ్గి అధిక దిగుబడులు సాధించవచ్చని కూసుమంచి ఏడీఏ ఎస్.వి జయచంద్ర అన్నారు. మండలంలోని గువ్వలగూడెంలో సోమవారం పంటలను పరిశీలించారు. రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పచ్చిరొట్ట ఎరువులను 50 శాతం పూత దశలో ఉన్నప్పుడు పొలంలో కలియదున్నాలని సూచించారు. పచ్చిరొట్ట వేయటం వలన నత్రజని, భాస్వరం, పోటాష్ ఎరువులు తగ్గించి వేసుకోవాలని సూచించారు. కలుపు మందులు సరైన సమయంలో వాడి కలుపు నివారించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాలొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



ఖమ్మం మామిళ్లగూడెం: బీఎస్పీ ఆధ్వర్యంలో ధర్నా



రఘునాథపాలెం: ర్యాలీ నిర్వహిస్తున్న పాస్టర్లు

ఖమ్మం మామిళ్లగూడెం: మణిపూర్‌లో అత్యాచారం చేసి, హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం అంబేద్కర్ సెంటర్ బీఎస్పీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఉపేంద్రసాహూ మాట్లాడుతూ... డిమాండ్ చేశారు. నాయకులు పుల్లయ్య, వీరస్వామి, మంజుల, రజిని, నాగేశ్వరరావు, నాగరాజు, విజయ్, శ్రీనివాస్ గౌడ్, రమేష్, బోస్, అఫ్జల్, చరణ్, వంశీ, రాజీవ్, బాబురావు, బాలరాజు, నవీన్, గాంధీ, మాధవి పాల్గొన్నారు.

రఘునాథపాలెం: మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మణిపూర్ ఘటనపై శాంతియుత ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ మహాసేన జిల్లా అధ్యక్షుడు మంద సంజీవరావు, వెంగళం ఇమ్మానియేల్ మాట్లాడుతూ.. స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలు, అనేక చర్చిలు కూల్చివేయడం చాలా అన్యాయమన్నారు.దోషులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించి శాంతిని పునరుద్ధరించాలని కోరారు. జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు మోహన్ నాయక్, బీసీ సెల్ అధ్యక్షుడు అంగడాల అనిల్ కుమార్, టౌన్ బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండారు ప్రభాకర్, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ మహాసేన జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎస్కె.ఇస్సాకు, నియోజకవర్గ అధ్యక్షుడు పసలపూడి రమేష్, టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారపాక పృథ్వీ, బీసీ సెల్ టౌన్ అధ్యక్షుడు ప్రవీణ్ పాల్గొన్నారు.

ఖమ్మం లీగల్: మణిపూర్ ఘటన పై ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదులు నిరసన తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు దిరిశాల కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి మన్నెపల్లి బసవయ్య, మాదిరాజు లక్ష్మీనారాయణ, ప్రవీణ్ కుమార్, అప్పారావు, శరత్ కుమార్ రెడ్డి, శ్రీనివాసరావు, బిచ్చాల తిరుమలరావు, జూశావతి, వెంకటేశ్వర్లు, విప్లవకుమార్, ఓరుగంటి శేషగిరిరావు, రాజశేఖర్ రెడ్డి, పాపయ్య, వెంకట్, లక్ష్మీనారాయణ, శేఖర్‌బాబు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన ప్రభుత్వం



కూసుమంచి: మాట్లాడుతున్న నాయకులు

నేలకొండపల్లి: ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన సీఎం కేసీఆర్ కు తగిన గుణపాఠం తప్పదని కాంగ్రెస్ పాలేరు ఇన్‌చార్జ్ మడిపల్లి భాస్కర్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వాల వైఫల్యాలను ఇంటింటికి వెళ్లి వివరించాలని సూచించారు. గ్రామ స్థాయిలో బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ మొక్క శేఖర్ గౌడ్, సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపీటీసీ బొడ్డు బొందయ్య, నాయకులు బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, యం.వెంకన్న, నాగరాజు, శేఖర్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కమిటీల నియామకంపై సమావేశం

కూసుమంచి: కాంగ్రెస్ పార్టీ మండల బూత్ కమిటీల నియామకంపై సోమవారం కూసుమంచిలో సమావేశాన్ని నిర్వహించారు. బూత్ కమిటీల పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మడుపల్లి భాస్కర్, మండల ఇన్‌చార్జ్ మహ్మద్ అజ్గర్ ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య బూత్ కమిటీల నియామకం, విధి విధానాలను వివరించారు. హఫీజుద్దీన్, దాసరి వెంకన్న, ఎండి.కలీం, అంతోటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్‌కు ముగ్గురి ఎంపిక

ఖమ్మంఅర్బన్: స్పోర్ట్స్ స్కూళ్లలో ప్రవేశాలకు నిర్వహించిన ఈవెంట్లలో ఖమ్మం 4వ డివిజన్‌లోని పాండు రంగాపురం మండల ప్రాథమిక పాఠశాల నుంచి ముగ్గురు బాలికలు ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారని హెచ్ఎం చంద్రు తెలిపారు. జిల్లాలో మొత్తం 20 మంది బాలికలు ఎంపిక కాగా తమ పాఠశాలకు చెందిన పి.దీక్షితాగౌరి, బి.శ్రద్ధ, జి.నిరీక్షణ ఉన్నారని వెల్లడించారు. ఆయా విద్యార్థులను హెచ్ఎంతో పాటు ఎస్ఎంసీ చైర్మన్ కొండలరావు, పీఈటీ కృష్ణయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

విగ్రహాలు అందజేత



ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయానికి కి పంచలోహ విగ్రహాలను రిటైర్డ్ ఆర్ఐ బాణోత్ కృష్ణ, శ్రీదేవి దంపతులు సోమవారం ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా విగ్రహాలకు పంచామృత అభిషేకం చేశారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

ఖమ్మంమయూరిసెంటర్: గ్రీవెన్స్‌లో సమస్యలపై అందిన దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కేఎంసీ కార్యాలయంలో పలు సమస్యల సంబంధించిన దరఖాస్తులు అర్జీదారుల నుండి స్వీకరించారు. మొత్తం గ్రీవెన్స్ డేలో 30 ఫిర్యాదులు రాగా వీటిని త్వరగా పరిష్కరించాలని అధికారులకు పంపించారు.

టేబుల్ టెన్నిస్‌లో ప్రతిభ



బంగారు పతకాలు పొందిన జ్వలిత్

ఖమ్మంసహకారనగర్: కరీంనగర్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో నగరంలోని న్యూరిడ్జ్ పాఠశాల 8వ తరగతి విద్యార్థి పరిటాల జ్వలిత్ అండర్-14, అండర్-16 విభాగాలలో బంగారు పతకాలు పొంది చాంపియన్‌షిప్ సాధించినట్లు కరస్పాండెంట్ కె.పద్మావతి సోమవారం తెలిపారు. విద్యార్థి రూ.25 వేల బహుమతి గెలుచుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జ్వలిత్‌ను, కోచ్ మూర్తిని అభినందించారు.

ఎలక్ట్రికల్ పవర్ సిస్టం పుస్తకావిష్కరణ

ఖమ్మంసహకారనగర్: ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపయోగపడే టెక్స్ట్ బుక్ ఆన్ ఎలక్ట్రికల్ పవర్ సిస్టం పుస్తకాన్ని సోమవారం నగరంలో ఆర్‌జేసీ విద్యాసంస్థల అధినేత, ఎస్‌బీఐటీ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఆవిష్కరించారు. ఇంజనీరింగ్‌లో ఎలక్ట్రికల్ పవర్‌సిస్టమ్ విభాగంలో చదివే విద్యార్థులకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత డాక్టర్ మిరియాల కిరణ్‌జ్యోతిని సత్కరించారు. డాక్టర్లు కూరపాటి ప్రదీప్, పంచుమర్తి బాలకృష్ణకాంత్, చరణ్, శివప్రసాద్, పి.కృష్ణమూర్తి, శ్రీపాల్‌రెడ్డి, బి.గోపాల్ పాల్గొన్నారు.

దేవాలయ భూమి కౌలుకు వేలం

ఖమ్మంఅర్బన్: నగరంలోని 7 డివిజన్ టేకులపల్లిలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయానికి సంబంధించిన భూమి కౌలుకి సోమవారం వేలం నిర్వహించారు. 3 ఎకరాల 10 కుంటల భూమిని అడ్వకేట్ కళ్యాణరావు, కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ ఆధ్వర్యంలో భూమి పరిశీలకులు కొప్పోలు శ్రీధర్ శర్మ, దేవాదాయ శాఖ అధికారి సమతా, మండల ఇన్‌చార్జ్ సీహెచ్ రామకోటేశ్వరావులు ఈ వేలంపాట నిర్వహించారు. లక్ష్మీనర్సింహారావు రూ.1 లక్షా 50 వేలకు పాడి దక్కించుకున్నట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేకి



సమస్యలు తెలుసుకుంటున్న నాగేశ్వరరావు

నేలకొండపల్లి: రైతులను సీఎం కేసీఆర్ పట్టించుకోవడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేకమని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మండలం లోని వివిధ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. పాతకొత్తూరులో మల్చింగ్ విధానం ద్వారా పంటలు సాగును పరిశీలించారు. రైతులతో మాట్లాడి ఇబ్బందులను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...సీఎం రైతులకు రుణమాఫీ ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని, యంత్ర పరికరాలు పూర్తిగా నిలిపివేసినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం సీజన్ ప్రారంభమైనందున్న విత్తనాలు, ఎరువులు సరిపడా సిద్ధంగా ఉంచాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, యడవల్లి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, వున్నం వెంకటేశ్వర్లు, షేక్ యాకోబ్‌మియా పాల్గొన్నారు.

పెండింగ్ రుణాలు మంజూరుచేయాలి

ఖమ్మం మామిళ్లగూడెం: ఎస్సీ కార్పొరేషన్‌లోని పెండింగ్‌లో రుణాలు మంజూరు చేయాలని లబ్ధిదారులు డిమాండ్ చేశారు. సోమవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... రుణాలు మంజూరు చేయకపోతే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో టి.కృష్ణారావు, నాగార్జున, విజయ్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

కామేపల్లి(కారేపల్లి): మండల పరిధిలోని రుక్కితండా పంచాయతీ రాయిగూడెం గ్రామంలో 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు సర్పంచ్ లకావత్ భీమానాయక్, గ్రామశాఖ అధ్యక్షుడు జర్పుల బాలానాయక్ సోమవారం తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ఉబ్బని రాములు, రాయకంటి రాఘవులు, చేకుట్ల సతీష్, ఓరుగంటి ఉప్పలి, బండి వెంకటనర్సు, సత్తి చిట్టిబాబు, ఉబ్బని బాబు, నాగభూషణం, బాబు, నాగమణి, నిర్మలా ఉన్నారు.

గురుకులంలో సందర్శన

ఖమ్మంఅర్బన్: నగరంలోని పుట్టకోటలోని ఒక ప్రవేటు కాలేజీ భవనంలో కొనసాగుతున్న ముదిగొండ గురుకుల పాఠశాలను సోమవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అబ్దుల్ జావేద్‌పాషా ఆకస్మికంగా సందర్శించారు. భోజన నాణ్యత, సరుకుల నిల్వ గదిని పరిశీలించారు. ఆర్‌సీఓ ప్రత్యేష ఉన్నారు.

మూడో విడత అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయండి



కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న నాయకులు

ఖమ్మంసహకారనగర్: జిల్లాలో మిగిలిపోయిన జర్నలిస్టులకు మూడో విడతగా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ గౌతమ్‌కు వినతిపత్రం అందజేశారు. యూనియన్ నాయకులు రజినీకాంత్, ఎస్.కే.జానీపాషా, గుద్దేటి రమేష్, వనం నాగయ్య, కాపర్తి నరేంద్ర, అమరవరపు కోటేశ్వరరావు, మోహన్, రాజేంద్రప్రసాద్, అశోక్, సతీష్, కంచర్ల నవీన్ బాబు, ముత్యాల కోటేశ్వరరావుపాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్సై

నేలకొండపల్లి: మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని ఎస్సై బొల్లగాని సతీష్ కోరారు. నేలకొండపల్లి ఎస్సైగా సతీష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలపాలకు పాల్పడిన సహించేది లేదని హెచ్చరించారు.

కేటీఆర్ జన్మదిన వేడుకలు



ఖమ్మంమయూరిసెంటర్: ఎన్నెస్పీ క్యాంప్ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర పురపాలక శాఖామంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. పలుచోట్ల అన్నదానం, రక్తదానం, పుస్తకాల పంపిణీ లాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంరూరల్: జలగంనగర్‌లో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ ఉమ, నాయకులు



కూసుమంచి: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..



ఖమ్మంలోని ఎంపీ నామా కార్యాలయంలో..



తిరుమలాయపాలెంలో..

సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ఉద్యమించండి



ఖమ్మంమయూరిసెంటర్: పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: హమాలీ సంక్షేమ బోర్డు, కార్మిక చట్టాల ఏర్పాటుకు ఉద్యమించాలని ఐఎఫ్‌టీయూ అనుబంధ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.రామయ్య పిలుపునిచ్చారు. వచ్చేనెల 4న హైదరాబాద్‌లో నిర్వహించే కార్మిక గర్జన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సోమవారం ఖమ్మంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు తిరపయ్య, శోభన్, నాగరాజు, తిరుపయ్య, సతీష్, నాగుల్‌మీరా, శ్రీను, రామరాజు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపాలెం: తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో కార్మిక హక్కుల సాధనకు హైదరాబాద్‌లోజరిగే కార్మిక గర్జనను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు పేరబోయిన వెంకన్న పిలుపునిచ్చారు. సోమవారం రఘునాథపాలెంలో గర్జనసభకు సంబంధించిన పోస్టర్లును ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఏరియా కార్యదర్శి కొయ్యల శ్రీనివాస్, భూక్యా శంకర్ తదితరులు పాల్గొన్నారు.



రఘునాథపాలెంలో..